క్లుప్తంగా

ఎస్‌కేడీ నగర్ ముఖద్వారం ప్రారంభం



ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి శ్రీకృష్ణదేవరాయనగర్‌కాలనీలో నూతనంగా నిర్మించి శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం ముఖ ద్వారాన్ని సోమవారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. కటికరెడ్డి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కటికరెడ్డి అరవిందరెడ్డి ముఖద్వారాన్ని నిర్మింపజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి, పుల్లారెడ్డి, రఘురామ్‌నేత, సుధాకర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, వెంకటరమణ,పాపారావు, నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవం



మాట్లాడుతున్న శ్రీరాం భరత్‌కుమార్

మలక్‌పేట: రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ శ్రీకృష్ణశాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రైస్ మిల్లర్స్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్లో విజయ దశమి ఉత్సవం, వందేళ్ల సంస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రచారక్ శ్రీరాం భరత్‌కుమార్ ముఖ్యవక్తగా హాజరై వందేళ్ల సంఘ ప్రస్థానంలో సంఘం సాధించిన విజయాలు, చేయాల్సిన సమాజ పరివర్తనలో పంచవర్తన గురించి వివరించారు. కుటుంబ విలువలు, స్వదేశీ ఆచరణ, పౌర విధులు, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. ప్రతీ వ్యక్తిలో ఆచరణతోనే మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి అనూప్, ప్రాంత సహా కార్యవాహ మల్లికార్జున్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు కూర్మారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, శ్రీధర్, బాల్‌రెడ్డి, హనుమంతరావు, ఆంజనేయులు, గోపాల్‌రెడ్డి, హరీష్, హరగోపాల్, విజయ్, ఫణి, సుధీర్‌కుమార్, నాయకులు శరత్‌కుమార్, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



ముజాహిద్

మలక్‌పేట: ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. ఎస్సై తేజ్యానాయక్ వివరాల ప్రకారం.. తీగలగూడ, అఫ్జల్‌నగర్‌కు చెందిన మహమ్మద్ ముజాహిద్(38), ఈ నెల 22న ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి రాత్రైనా రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.



అమ్మ వారి పూజలో పాల్గొన్న వంగా మధుసూదన్‌రెడ్డి



చైతన్యపురిలో అమ్మవారి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి



నాగోలు జైపురి కాలనీ భాగ్య ఎన్‌క్లేవ్ అపార్టుమెంటులో..



కొత్తపేటలో అమ్మవారి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్



శ్రీసరస్వతీదేవి అలంకరణలో జయదుర్గామాత



మహా సరస్వతీదేవిగా విజయదుర్గామాత



వాగామ్రి దుర్గామాత మండపంలో పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ అశోక్



మన్సూరాబాద్‌లోని దుర్గామాత మండపం వద్ద పూజలు నిర్వహించిన జక్కిడి రఘువీర్‌రెడ్డి

జయ శుభకారిణి.. విజయ రూపిణి

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లోని ఆలయాలు, మండపాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రోజుకో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



రాజప్పనగర్‌లో దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



డీఎస్‌ఆర్‌నగర్‌లో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



ఆర్‌కేపురం శ్రీ ప్రసన్నాంజనేయ నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న దేప భాస్కర్‌రెడ్డి



అమ్మవారి పూజలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు ముదుకుంట్ల అరవింద్ శర్మ కుటుంబసభ్యులు

వైభవంగా బ్రహ్మోత్సవాలు



తిరువీధి ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం సువర్ణ పుష్పార్చన, ఉత్సవ మూర్తులకు అభిషేకం, సరస్వతీ హోమం, హంస వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి లక్ష తులసీ పుష్పార్చన, శ్రీవారి కల్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ, హనుమత్ వాహనంపై తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి శ్రీధర్, సంయుక్త కోశాధికారి రామలక్ష్మి, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

● వనస్థలిపురం చింతలకుంట జనప్రియహోమ్స్ కాలనీలోని శ్రీ గోదా పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ఠ, శ్రీ వేంకటేశ్వర హవనం, దేవతాహ్వానం, హోమం, బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఉత్సాహంగా 5కే రన్

ఎల్‌బీనగర్: వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా సోమవారం ఓజోన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్‌ను ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి రోజు వ్యాయామం చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, చిన్నా పెద్దా తేడా లేకుండా గుండెపోటు సమస్యలు పెరుగుతున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అవగాహన సదస్సు..

లింగోజిగూడ: గుండె సంబంధిత వ్యాధులతో మరణాలు సంభవిస్తున్నాయని, వ్యాధులను సకాలంలో గుర్తించడంతో పాటు ముందస్తు నివారణ ముఖ్యమని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్‌బీనగర్‌లోని గ్లెనికల్స్ అవేర్ హాస్పిటల్‌లో గుండె సంబంధిత వ్యాధులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. డాక్టర్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా 1.8కోట్ల మంది కార్డియో వాస్కులర్ వ్యాధులతో మృతి చెందుతున్నారన్నారు. డోంట్ మిస్ ఎ బీట్ అనే థీమ్‌తో అవగాహన కల్పిస్తున్నామని, బీట్ మిస్ అయితే జీవితం మిస్ అవుతుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మల్లింద్రస్వామి, శ్రీఖర్, విజయ్ సూరంపల్లి, అజయ్‌జోషి పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

నూతన ధోబీఘాట్ నిర్మాణానికి చర్యలు

మలక్‌పేట ఎమ్మెల్యే బలాల



ఎమ్మెల్యేకు సమస్య వివరిస్తున్న నర్సింహా

మలక్‌పేట: వరద ధాటికి మూసారంబాగ్ బ్రిడ్జి సమీపంలోని ధోబీఘాట్ ధ్వంసమైన విషయమై రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మావురపు నర్సింహా మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలకు దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం ఎమ్మెల్యే ధోబీఘాట్‌ను సందర్శించిన అనంతరం మాట్లాడారు. రజకులకు జీవనాధారమైన ధోబీఘాట్‌ను సకల సౌకర్యాలతో నిర్మించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. నూతన ధోబీఘాట్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జీహెచ్‌ఎంసీ ఏఈ శరత్, సంఘం నాయకులు చుక్కన్న, శంకర్, మావురపు కృష్ణ, శేఖర్, మధు, కిషన్, రవి, బాలకృష్ణ, యాది ఉన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.19, వంకాయ రూ.28, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.23, క్యారెట్ రూ.38, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.16, గోకరకాయ రూ.50, దోసకాయ రూ.18, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.21, మునగ రూ.100, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.28, కీర రూ.23, బీన్స్ రూ.60, క్యాప్సికమ్ రూ.50.

సదర్‌కు రూ.10 కోట్లు మంజూరు చేయాలి

సైదాబాద్: రాష్ట్ర ప్రభుత్వం సదర్ ఉత్సవాలను అధికారిక పండుగగా గుర్తించటం అభినందనీయమని మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్, సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్ అన్నారు. సోమవారం సైదాబాద్ శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మహాసభ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సదర్ ఉత్సవ సమితికి నూతన కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా మైల్‌కోల్ మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా హరిబాబు యాదవ్, లడ్డూ యాదవ్, చింతల సురేందర్ యాదవ్, రమేష్ యాదవ్, శాంతన్న యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా శ్రీశైలం యాదవ్, శ్రీహరి యాదవ్, రవీందర్ యాదవ్, నాగ సీతారాములు, కోశాధికారిగా లక్ష్మణ్ యాదవ్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మైల్‌కోల్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. సదర్ ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు.



దసరాలోపు చేనేత రుణాలు మాఫీ చేయాలి

మన్సూరాబాద్: దసరా పండుగలోపు చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతికుమార్ అధ్యక్షతన మన్సూరాబాద్ సహారాస్టేట్స్‌కాలనీ ప్రధాన గేటు వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చేనేత పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలపై వివిధ సందర్భాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కమిషనర్ శైలజారామయ్యర్ దృష్టికి తీసుకవచ్చి చర్చలు జరపటంతో ప్రభుత్వం హామీలు ఇచ్చిందని, ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని మండిపడ్డారు. చేనేత పరిశ్రమకు బడ్జెట్‌లో రూ.2 వేల కోట్ల రూపాయాలు కేటాయించాలని కోరాగా కేవలం రూ.2 వందల కోట్లు కేటాయిస్తే సమస్యలు ఏలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్వామి, నరహరి, చంద్రశేఖర్, పెంటయ్య, శేఖరయ్య, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, వెంకటేశం, కుమార్, రాములు, పురుషోత్తం పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సన్మానం

లింగోజిగూడ: ఎల్‌బీనగర్ డీసీపీగా విధులు నిర్వర్తించిన ప్రవీణ్ కుమార్ రెడ్డి అవినీతి నిరోధక శాఖ సంయుక్త డైరెక్టర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి సోమవారం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కలిసి ఘనంగా సన్మానించి, కొత్త పదవిలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్సమ్ శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనాథ్ రావు, రోహిత్ పాల్గొన్నారు.



సందడిగా సద్దుల బతుకమ్మ

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో సంస్కృతి, సాంప్రదాయాలను చాటే విధంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆదివారం సద్దుల బతుకమ్మ సందర్భంగా రంగురంగుల పువ్వులతో అందంగా పేర్చారు. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను తీసుకొచ్చి ఆడిపాడి సందడి చేశారు. – ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



బతుకమ్మతో చిన్నారి..



డిఫెన్స్ కాలనీలో..



నాగోల్ సాయినగర్ కాలనీ పోచమ్మ మైసమ్మ దేవాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రోడ్డు నంబర్-7, వెంకటేశ్వరకాలనీలో.. బతుకమ్మ ఆడుతున్న కాలనీ మహిళలు



చంద్రపురికాలనీ సంక్షేమ సంఘం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీలో..



నాగోల్ డివిజన్ లలితానగర్‌లో..



కుంట్లూరు శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 1



హస్తినాపురం ద్వారకానగర్ మేఘాహైట్స్‌లో..



రాక్‌టౌన్‌కాలనీ సంక్షేమ సంఘం ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ద్వారకామయినగర్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కాస్మోపాలిటన్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఎల్‌బీనగర్‌లో..



విద్యుత్‌నగర్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు